REGD: NO. H. 18

విడిప్రతి 0-20 న. పై.

21-2-64 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 8

## తిమ్మారెడ్డి విజయం



ఆంధ్ర శాసనసభకు జరిగిన 3 ఉప ఎన్నికలలో రెండు స్థానాలను కాంగ్రెస్ క్రొత్తగా గెల్చుకున్నది; వున్న ఒక స్థానాన్ని కోల్పోయింది.

చిత్తూరు జిల్లా వాయల్పాడులో మాజీమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి 21,686 ఓట్ల మెజారిటీతోను-

—కొరవ 7వ పేజీలో

# శ్రీ కామరాజ్‌తో శ్రీ ఏ. సి. సంభాషణ

## నాయకత్వవిషయమైవుంటుందా-వూహాగానం

## ధృవపడని మద్రాసు వార్త



పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు గత వారంలో నెల్లూరునుండి మద్రాసుకుపోయి కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో సంభాషణలుజరపడం, నాయకత్వఎన్నికదృష్ట్యా, ఊహాగానాలకు ఆస్కారంకల్పించింది. ఆంధ్రముఖ్యమంత్రి కావాలని వారు అభిలషిస్తున్నారా? అందుకు వారు ప్రయత్నిస్తున్నారా? అనే సందేహాలనుగూడా కొన్నివర్గాలు వ్యక్తంచేస్తున్నవి. కాని శ్రీ ఏ. సి. స్వంతపనులమీద మద్రాసుకు పోయారని, కాంగ్రెస్‌అధ్యక్షుడు నగరంలో వున్నాడుకాబట్టి మర్యాదకొరకు వారిని చూచివుండవచ్చునని ఇచ్చటివారు వూహిస్తున్నారు.

నాయకత్వపోటీకి శ్రీ ఏ. సి. ని ప్రోత్స హిస్తున్నవారు మంత్రులలోనే కొందరు లేకపోలేదు. పెక్కుమంది శాసనసభ్యులు ఈనాటికిగూడా వారి అభ్యర్థిత్వాన్నికోరి, వారికావిషయం తెలియజేస్తున్నారనిగూడా అంటున్నారు. కడకు శ్రీ సంజీవయ్యవర్గం వారనుకునేవారుగూడా ఈ విషయంలో శ్రీ ఏ. సి. కి తమ సహాయాన్ని వాగ్దానం చేసినట్లుగూడా తెలుస్తున్నది.

శ్రీ ఏ. సి. కి గూడా ముఖ్యమంత్రి కావాలనే అభిలాష వుండకుండాపోదు. ముఖ్యమంత్రి కావాలనుకున్నపుడు ఇంతకంటే మంచిఅవకాశం ఇక లభించబోదనిగూడా వారికితెలుసు. శ్రీ సంజీవరెడ్డిగారి ప్రమేయంలేకుండా స్వేచ్ఛగా ఎన్నికజరిగితే, శ్రీ బ్రహ్మానందరెడ్డికంటే శ్రీ ఏ. సి. కి యెక్కువబలం వుండ వచ్చుననిగూడా రాజకీయవర్గాల ఊహ. కాని ఈ సమయంలో సంజీవరెడ్డిని ధిక్కరించకూడదనే నిర్ణయానికి శ్రీ ఏ. సి. వచ్చినట్లుంది. "ముఖ్యమంత్రిత్వ అవకాశమిస్తే సంతోషంగా స్వీకరిస్తాను. లేకుంటే నిశ్చింతగా శ్రీ సంజీవరెడ్డిని అనుసరిస్తాను" అనే వైఖరిని శ్రీ ఏ. సి. చిత్తశుద్ధితో అనుసరిస్తున్నారని అంటున్నారు. శ్రీ కామరాజ్‌తో ఏ. సి. సంభాషణకారణం తెలియకపోయినా, ప్రస్తుతపరిస్థితుల్లో శ్రీ ఏ. సి. శ్రీ సంజీవరెడ్డిని వ్యతిరేకించిపోరనిమాత్రం వారి సన్నిహితవర్గాలలో దృఢంగా వినిపిస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డిగారి ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి కాబోయే శ్రీ బ్రహ్మానంద రెడ్డి త్వరలో ఒక పెద్ద గండాన్ని దాట వలసి వున్నది. అవ్వడు ఆంధ్రరాజకీయాల పునః పరిణామానికి మరొక అవకాశం లభించవచ్చు.

# కొంతకాలంతర్వాత ముఖ్యమంత్రికావాలని శ్రీ సంజీవరెడ్డి కోర్కె?

(మా హైదరాబాదు విలేఖరి)



నీలం సంజీవరెడ్డిగారు ఇక ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగక తప్పదు. కాని ఆ తరువాత ఆంధ్రకాంగ్రెస్ రాజకీయాలు, అందులో సంజీవరెడ్డిగారి స్థానం—ఈ ప్రశ్నలకు సమాధానం లభించడంలేదు.

సంజీవరెడ్డిగారు బుధవారంనాడు హఠాత్తుగా మద్రాసువెళ్లి వచ్చారు. కాంగ్రెసు అధ్యక్షునితో ఫిబ్రవరి 23 నాటి కాంగ్రెసు పార్టీ సమావేశంలో అనుసరించవలసిన విధానంగూర్చి ఆయన సంప్రదించారని తెలుస్తోంది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవిపొంది, ఇకముందుకూడా అవసరమైనా దక్కాలని ఆశిస్తున్న గొట్టిపాటి బ్రహ్మయ్యగారుకూడా కామరాజ్‌గారిని కలుసుకొని, సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగితే, ఆంధ్రప్రదేశ్‌కు అనర్థం తప్పదని విశదపరచారట. అందుకే, ముఖ్యమంత్రి పదవి వదిలేసి కాంగ్రెసుపార్టీ నాయకుడుగా వుండదలిస్తే తమకు అభ్యంతరముండదన్న అభిప్రాయాన్ని చివరికి, పరోక్షంగా కామరాజ్ గారు వ్యక్తం చేశారట.

సంజీవరెడ్డిగారికి చాలా సన్నిహితంగా వుండేవారుకూడా ఆరుమాసాలో, ఏడాదో ముందుగానే ఇక్కడికి వస్తారు. కాబట్టి పార్టీ సభ్యులకు తగు మార్గదర్శకత్వం వారు లభింపజేయవచ్చును.

సంజీవరెడ్డిగారు ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిని మాత్రమే వదలుకొని పార్టీనాయ

—కొరవ 7-వ పేజీలో

జమీన్‌రైతు

ఉగాది ప్రత్యేక సంచిక

1/4 డెమ్మీసైజులో 15-3-64 తేది వెలువడుతుంది

- ముచ్చటగొలిపే ముఖచిత్రం
- ప్రఖ్యాత రచయితల వ్యాసాలు, కథలు
- ప్రసిద్ధ కవుల పద్యాలు గేయాలు
- ఆకర్షణీయమైన చిత్రాలు

ప్రత్యేక కృషి……ప్రత్యేక ప్రతిభ……

ప్రకటనదార్లకు అపూర్వావకాశం

వివరాలకు

మేనేజరు,- జమీన్‌రైతు' - నెల్లూరు.

# ముఖ్యమంత్రి రాజీనామా ఆమోదానికి మొరార్జీ సుముఖత : పాటిల్ ప్రతికూలత

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశంలో సంజీవరెడ్డిగారి రాజీనామాకు అనుమతికోరుతున్న లేఖ చర్చకు వచ్చినపుడు, యస్. కె. పాటిల్‌గారు, ఆయన రాజీనామా చేయవలసింది అందులో ఏమీ లేదని గట్టిగా వాదించారట. కాని మొరార్జీ దేశాయిగారు మాత్రం రాజీనామాకు అనుమతించితీరాలని చెప్పారట. "లేకపోతే నైతిక విలువలను సంజీవరెడ్డిగారు పాటించదలుచుకుంటే మనం అడ్డు తగిలామన్న చెడ్డపేరు మనకు వస్తుంది" అన్నారట.

ఈ విషయం పార్లమెంటరీ బోర్డులో చర్చకు రాకముందు సంజీవరెడ్డిగారు కాంగ్రెసు అధ్యక్షునితో సంభాషించారు. తరువాత, సంజీవరెడ్డిగారి సహాయంతో తరువాత మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే కోరిక ఆయనకున్నదని భావిస్తున్నారు. అందుకే బ్రహ్మానందరెడ్డిగారు ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రిపదవి నిర్వహించాలని ఆయన నిర్ణయించుకున్నారు. బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వానికి ఇష్టంలేనివారు సంజీవరెడ్డిగారు వుండిపోవాలనే భావిస్తున్నారు. పోతే సంజీవరెడ్డిగారు ఇప్పుడు కేవలం పార్టీ నాయకుడుగా వున్నా, తరువాత ముఖ్యమంత్రిత్వాన్ని వహించినా, అది రాష్ట్రానికీ, ఆయనకూ, కాంగ్రెసుపార్టీకి వుచితమైనదీ, శ్రేయస్కరమైనదీ కాదని భావించేవారుకూడా పార్టీలో వలువురున్నారు. కామరాజ్‌గారు ఫిబ్రవరి 23 నాటి పార్టీ సమావేశానికి ఒక రోజు

### జిల్లాజడ్జిగా శాసన సభ్యుడు శ్రీ పున్నయ్య

శ్రీకాకుళంజిల్లా శాసనసభ్యుడు, స్వతంత్రపార్టీని వీడిన తర్వాత శ్రీ సంజీవరెడ్డిగారికి విశ్వాసపాత్రుడైన అనుచరుడుగా వుంటుండిన శ్రీ కొత్తపల్లి పున్నయ్య జిల్లాజడ్జిగా నియమింపబడినారట.

మంత్రిత్వం మిస్ అయినా, శాశ్వత వున్నతోద్యోగం పొందగలిగిన శ్రీ పున్నయ్యను అభినందిస్తున్నాము.

